## Classroom Based Assessment - 1 (2022-23)

| | |
|---|---|
| UDISE Code: ______________________________ | Class-Subject: 7-Language |
| Child ID: ______________________________ | No. of Questions: 18 |
| Child Name: ______________________________ | Duration: 60 minutes |

సెక్షన్ A : బహుళైశ్చిక ప్రశ్నలు-ప్రతి ప్రశ్నకి నాలుగు ఎంపికలు ఉంటాయి మరియు ఆ ఎంపికలలో ఒక ఎంపిక మాత్రమే సరైన సమాధానమవుతుంది. 15 x 1M = 15M

**1** క్రింద ఇచ్చిన వాక్యంలో గీత గీసిన పదముకు సరిపోవు అర్థమును క్రింది వాని నుండి ఎంపిక చేయండి.

జనవరి 26న జరుగు గణతంత్ర దినోత్సవ వేడుకలలో సైనికులు ప్రదర్శించు క్రమబద్ధమైన విన్యాసాలు చూచుటకు ఎంతో ఆనందమును కలిగించును.

A భంగిమ
B సమరము
C గవాక్షము
D కవాతు

**2**

సరైన సమానార్థక పదములతో ఖాళీలను పూరించండి.

________ సత్యమునే పలకాలి, ________దానిని ఆచరణలో పెట్టాలి.

A ఇప్పుడు , ఎప్పుడో
B సదా , నిరంతరం
C ఎల్లప్పుడూ, అప్పుడప్పుడు
D ఆలా, ఇప్పుడు

**3** కింద వాక్యములో గీతగీసిన పదము దేనికి సంబంధించినది?

ప్రతి గ్రామములో అక్షర జ్యోతిని వెలిగించాలి.

A వికృతి
B ప్రకృతి
C సుకృతి
D ఆకృతి

schools.aglasem.com


aglasem.com

**4** గీత గీసిన పదానికి ప్రకృతి పదము ఏది?

నిద్ర లేవగానే <u>మొహము</u> కడుగుకొనవలెను.

A మొగము

B మోము

C ముఖము

D ముదము

**5** క్రింద గీత గీసిన పదానికి సరైన సంధి విచ్ఛేదనమును గుర్తించుము.
డబ్బు <u>ఎంతైనా</u> సంపాదించుగాక, మనిషికి అణుకువ ముఖ్యము.

A ఎంతో + అయినా

B ఎంత + ఐనా

C ఎంత+ ఆయన

D ఎంతో + ఆయన

**6** క్రింది వాక్యంలో గీతగీసిన పదములు ఏ సంధికి సంబంధించినవి?

"అండగా <u>నేనుండగా</u> <u>భయమేల</u> నీకు దండగ "

A అకారసంధి

B ఉత్వసంధి

C గుణసంధి

D ఇకారసంధి

**7** క్రింద వాక్యంలోని సర్వనామ పదమును గుర్తించండి.
రవి అతని తల్లి ఇవాళ పొద్దున్నే రైలుబండిలో హైదరాబాదు వెళ్లారు.

A తల్లి

B అతని

C హైదరాబాదు

D రవి

**8** క్రింద ఇచ్చిన వాక్యంలో కర్తను గుర్తించండి.

చాప్లిన్ తన జీవితములో అనేక ఒడిదుడుకులను చూసెను.

A చాప్లిన్

B జీవితము

C చూసెను

D అనేక

schools.aglasem.com


aglasem.com

**9**

ఈ వాక్యంలోని విభక్తి ప్రత్యయమును గుర్తించండి.

సీత కొరకు రాముడు చాలా ప్రదేశములు గాలించెను.

A రాముడు

B గాలించెను

C చాలా

D కొరకు

**10**

సరైన తృతీయా విభక్తి ప్రత్యయమును ఉపయోగించి వాక్యమును పూరించండి.

ఈ రోజు మా లెక్కల మాస్టారి ________ నాకు తిట్లు పడినాయి.

A చేత

B వలన

C గురించి

D కొరకు

---

"ఎస్ప్రెస్సో" లేదా "క్యాప్పచినో" ఏదైనా సరే కాఫీ యొక్క అమోఘమైన సుగంధం పీల్చగానే, ఉన్న అలసట అంతా దూరమవ్వ వలసినదే. ఒక్క చుక్క కాఫీ గొంతులో పడగానే కొత్త శక్తి రావాలసిందే. కాఫీ ప్రియులకు కాఫీకి సంబంధించిన ప్రతి విషయమూ ఆసక్తి దాయకమే. ఆఖరికి అందులోని మర్మమేమిటి? కాఫీ ఇంత లోక ప్రియమవటానికి కారణమేమిటబ్బా! కాఫీ రుచితో పాటు దాని గురించి చెప్పే కబుర్లు కాఫీ ప్రియులకు ఎంతో ప్రీతికరమైనవి. పదండి, కాఫీ గురించి కొన్ని ముచ్చట్లు చెప్పుకుందాము.

మీకు తెలుసా! ప్రపంచములో అత్యంత కాఫీ ప్రియులున్న దేశమేదో? ప్రపంచములో కాఫీని మక్కువగా తాగే ప్రజలు అమెరికాలో ఎక్కువ కలరు. కొన్ని పరిశోధనల ప్రకారము అక్కడి ప్రతి ఐదుగురిలో నలుగురు ఉదయాన్నే కాఫీ సువాసనలతోనే నిద్ర లేస్తారు. కాఫీ సేవనముతోనే వారి రోజు మొదలవుతుంది. అమెరికా తరువాత అధికముగా కాఫీని సేవించే ప్రజలు ఉన్న దేశాల జాబితాలో ఫ్రాన్స్ మరియు జర్మనీ దేశాలు కలవు. కొన్ని గణాంకముల ప్రకారము మొత్తము కాఫీ ఉత్పత్తిలో 65% ఉత్పాదనను ఈ దేశాలు ఉపయోగించుకుంటాయి.

కాఫీ పిచ్చి జనాలలో ఎంత ఉందంటే ప్రపంచములోని చాలా దేశములలో కాఫీ ప్రియులు ప్రత్యేక కాఫీ దినము యొక్క వేడుకలు జరుపుకొనుటయే కాక సెలవు దినమును కూడా ప్రకటించుకుంటారు. ఉదాహరణకు కోస్టారికా నందు సెప్టెంబర్ 12న, ఐర్లాండ్ దేశములో సెప్టెంబర్ 19న, జపాను దేశములో అక్టోబర్ 1న అధికారికముగా కాఫీ ఉత్సవములు జరుపుకుంటారు.

రానున్న కాలములో, ప్రపంచము మొత్తములో కాఫీతో ముడిపడి ఉన్న వ్యాపారాలలో సుమారు రెండు కోట్ల యాభై లక్షల కన్నా అధిక జనాభాకి ఈ రంగములో ఉపాధి దొరికే అవకాశములు కలవు.

ఒక వేళ మీరు పెరటి మొక్కలు పెంచే ఆసక్తి కలవారైతే , ఈ విషయమును తెలుసుకొని చాలా ఆనందపడతారు. అది ఏమిటంటే మీ పూదోట నేల సారవంతముగా లేక మొక్కలు బాగా ఎదగకపోయినా, పువ్వులు బలముగా పుయ్యకపోయినా ఈ చక్కటి చిట్కాని పాటించండి. మొక్క యొక్క మొదలులో మీరు వృధాగా పారేసే వాడిన కాఫీ పొడిని వెయ్యండి, మీరే చూస్తారు, మొక్క ఎంత బలముగా ఎదుగుతుందో!

ఈ సారి కాఫీ కప్పుతో ఉదయాన్నే కూర్చున్నప్పుడు మీకు ప్రతి రోజూ ఇంత ఆనందమును, అలసటను దూరము చేసే కాఫీని ప్రతి రోజు తలచుకుంటారు కదూ! అప్పుడు మీ కాఫీ రుచి ద్విగుణీకృతం అవుతుంది.

schools.aglasem.com



aglasem.com

**11** అమెరికన్లు అత్యధిక కాఫీ ప్రియులు అని చెప్పటానికి ఆధారమేమిటి?

A ప్రతి రోజూ వారు కాఫీ వాసనతో లేస్తారు

B వాళ్ళు కాఫీని ఎక్కువగా సాగు చేస్తారు.

C అక్కడి ప్రతి ఐదుగురిలో నలుగురు ఉదయాన్నే కాఫీ సేవిస్తారు.

D మొత్తము కాఫీ ఉత్పత్తిలో 65% ఉత్పాదనను ఈ దేశము ఉపయోగించుకుంటుంది.

**12** కాఫీ ఎక్కువగా తాగితే ఆరోగ్యానికి హానికరం అయినప్పటికీ దాని ఉన్నతికి కారణమేమిటి?

A ప్రజలు కాఫీ తాగడాన్ని మానలేకపోవటం

B వాడిన కాఫీపొడి తో భూమిని సారవంతం చేసి మొక్కలు పెంచడానికి ఆసక్తి చూపడం

C అనేక దేశాలు ఘనంగా కాఫీ వేడుకలు జరుపుకోవడం

D ఈ రంగములో కోట్ల సంఖ్యలో ఉద్యోగాలు లభించి దేశ పురోగతి పెరగటం

**13** అమెరికా,ఫ్రాన్స్ మరియు జర్మనీ కాకుండా, ప్రపంచములోని కాఫీ ఉత్పాదనలో మిగిలిన దేశాలు వినియోగించుకొనే శాతము ఎంత?

A 40%

B 35%

C 25%

D 30%

**14** మీ కాఫీ రుచి ‘ ద్విగుణీకృతం ’ అవుతుంది ఈ వాక్యంలో ద్విగుణీకృతం అనగాఏమి?

A అమోఘముగా అవ్వడం

B రెట్టింపు అవ్వడం

C సువాసన భరితమవడం

D సాదృశ్యముగా ఉండడం

**15** కొన్ని దేశాలు తాము గొప్ప కాఫీ ప్రియులమని ఎలా ప్రకటించుకుంటున్నాయి?

A ఆ దేశాల ప్రజలు ప్రతిరోజూ క్రమము తప్పకుండా కాఫీ తాగుతూ ఉండడం

B అవి కాఫీ దినమునాడు సెలవు ప్రకటించుకొని వేడుకలు జరుపుకో వడం.

C ప్రతి రోజు టన్నుల కొద్దీ కాఫీ వ్యాపారము చేయడం.

D కాఫీని తమ దేశ జాతీయ చిహ్నముగా పెట్టుకోవడం.

సెక్షన్ B: మీ జవాబు పత్రాలలో ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వండి. 2x 1M = 2M

**16** ‘ఇలను దున్ను’ అనగా నేలను దున్ను
పైన ఇచ్చిన పదమును ఉపయోగించి ఒక సొంత వాక్యమును వ్రాయండి.

**17** ‘ అదృశ్యము ‘ పదమునకు అర్థము తెలిపి ఒక సొంత వాక్యమును వ్రాయండి.

schools.aglasem.com



aglasem.com

సెక్షన్ C: మీ జవాబు పత్రాలలో ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వండి. 1 x 3M = 3M

**18** 'అక్షరాస్యత' మరియు దాని ఆవశ్యకత గురించి మూడు వాక్యాలు వ్రాయండి.

schools.aglasem.com



aglasem.com

| Class | Subject | |
|---|---|---|
| 7 | Telugu | |
| | | |
| Question | Subject | Answer Key |
| 1 | Telugu | D |
| 2 | Telugu | B |
| 3 | Telugu | B |
| 4 | Telugu | C |
| 5 | Telugu | B |
| 6 | Telugu | B |
| 7 | Telugu | B |
| 8 | Telugu | A |
| 9 | Telugu | D |
| 10 | Telugu | A |
| 11 | Telugu | C |
| 12 | Telugu | D |
| 13 | Telugu | B |
| 14 | Telugu | B |
| 15 | Telugu | B |
| 16 | Telugu | Award 1 mark for the correct answer<br>Award 0.75 marks for one error in the sentence<br>Award 0.5 marks for one grammatical error in case of sentences<br>Award 0.24 marks if meaning comes out clearly, 3-4 errors |
| 17 | Telugu | Award 1 mark for correct answer<br>Award 0.75 marks for one error in the sentence<br>Award 0.5 marks for one grammatical error in case of sentences/ spelling error |
| 18 | Telugu | If students explain the word correctly and write at least 2 points explaining importance correctly then 3 marks<br>Award 2.5 marks for one error in the sentence<br>Award 2 marks for one grammatical error in case of sentences/ spelling error<br>Award 1 mark for meaning to come out clearly, 3-4 errors - sentences 1marks |
| | | |
| | | |

schools.aglasem.com

AglaSem Earn while Learn Program. Send your papers and get paid.
Contact: support@aglasem.com

aglasem.com